RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

ఆదివారం 26 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 323 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551

## సీజేపీ ఉద్యమంతో దిగొచ్చిన కేంద్రం

### ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా



- 'విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యం'.. తీవ్రంగా బాధపడ్డా: ధర్మేంద్ర
- నాలుగు దశాబ్దాలుగా విద్యా రంగంతో అనుబంధం
- నైతిక బాధ్యత వహిస్తూ పదవి నుంచి తప్పుకున్న కేంద్ర విద్యాశాఖ మంత్రి

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీస్తున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేశారు. నీట్ యూజీ పరీక్షలో చోటుచేసుకున్న అవకతవకలకు నైతిక బాధ్యత వహిస్తూ ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. తన రాజీనామా లేఖను ప్రధాని నరేంద్ర మోదీకి పంపినట్లు ఎక్స్ వేదికగా తెలిపారు. నీట్ లీకేజీపై విద్యార్థుల ఆందోళనలు, ప్రతిపక్షాల విమర్శలు కొనసాగుతున్న సమయంలో ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా రాజకీయంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రులతో జరిగిన చర్చల్లో కాక్రోచ్ జనతాపార్టీ ప్రతినిధులు విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ప్రధాన డిమాండ్‌గా పెట్టినట్లు సమాచారం. ఆ డిమాండ్ల నేపథ్యంలోనే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. రాజీనామా అనంతరం ధర్మేంద్ర ప్రధాన్ స్పందిస్తూ, తనకు వ్యక్తిగత ప్రతిష్ఠ కంటే విద్యార్థుల భవిష్యత్తే ముఖ్యమని స్పష్టం చేశారు.

2



## 'మేం సాధించాం ఇది విద్యార్థుల విజయం'

- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సీజేపీ హర్షం
- జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు సంబరాలు
- ప్రజాస్వామ్యం విజయమంటూ విపక్షాల స్పందన

2

## ప్రధాన్ రాజీనామాను స్వాగతిస్తున్నా

- విద్యావ్యవస్థ పునర్నిర్మాణంలో ఇది తొలి అడుగు
- ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను స్వాగతించిన రాహుల్‌గాంధీ
- దేశవ్యాప్తంగా విద్యార్థుల పోరాటం చూసి గర్విస్తున్నామని వెల్లడి





## ఇందిరమ్మ ఇళ్ల కోసం కాల్ సెంటర్

- ఇందిరమ్మ ఇళ్ల సందేహాల నివృత్తికి ప్రత్యేక కాల్ సెంటర్
- 040-24603572 హెల్ప్‌లైన్‌ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి
- దరఖాస్తుకు ఆధార్ ఒక్కటే చాలు, ఇతర పత్రాలు అవసరం లేదు
- ఇల్లు రాకపోతే రూ.10 వేల డిపాజిట్ వెనక్కి వస్తుంది
- లబ్ధిదారుడు రూ.6 లక్షలు చెల్లిస్తే చాలు, ప్రభుత్వం రూ.5 లక్షల సబ్సిడీ
- ఇల్లు రాకపోతే అదే ఖాతాకు తిరిగి చెల్లిస్తామన్న మంత్రి పొంగులేటి

హైదరాబాద్

ప్రజాప్రభుత్వంలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ టవర్స్‌పై వస్తున్న సందేహాల నివృత్తికి ప్రత్యేక కాల్ సెంటర్ హెల్ప్‌లైన్‌ను గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు కార్యాలయంలో ప్రారంభించిన హెల్ప్‌లైన్ సెంటర్‌లో పథకంపై ప్రజల్లో ఎలాంటి గందరగోళం, - మిగతా3లో

## దేశ భవిష్యత్ అంతా యువతరానిదే



- జెన్ జీ పోరాటానికి ప్రధాని మోదీ తలవంచారు
- నీట్ పేపర్ లీక్, విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ నేతృత్వంలో ర్యాలీ
- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, విద్యార్థులు

హైదరాబాద్

చట్టసభలకు పోటీ చేసే వయసును 21 ఏళ్లకు తగ్గించాలని సీఎం రేవంత్‌రెడ్డి కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపుతామని వెల్లడించారు. నీట్ పేపర్ లీక్ ఘటనతో పాటు ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన అమానుష లాఠీచార్జీని నిరసిస్తూ, విద్యార్థుల ఉద్యమానికి సంఘీభావంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరా గాంధీ విగ్రహం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేశ్? కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, - మిగతా3లో



## విద్యార్థుల అన్ని డిమాండ్లకు కేంద్రం ఓకే

- ఆందోళనను విరమించిన సీజేపీ
- విద్యార్థులపై క్రమంగా కేసులు ఎత్తివేస్తామన్న ప్రభుత్వం
- ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు అండగా ఉంటామని హామీ
- చర్చలు సఫలంతో ఆందోళన విరమించాలని సీజేపీ నిర్ణయం

## ఆన్‌లైన్ గేమ్‌లు ఆడేవారి బ్యాంకు అకౌంట్స్ క్లోజ్!

- సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులే కారణం
- మ్యూల్ ఖాతాల స్థానే సైబర్ నేరగాళ్ల కొత్త ఎత్తులు
- గేమింగ్ సంస్థలతో ఒప్పందాలు చేసుకుంటున్న నేరగాళ్లు
- లేదంటే అలాంటి కంపెనీల స్థాపన – దోచుకున్న డబ్బు లాభాల పేరుతో మళ్లింపు





## వ్యవస్థీకృత నేరాలపై ఉక్కుపాదం!

- ప్రజా పరీక్షల బిల్లుకు మరింత పదును
- ఇకపై పేపర్ లీకైతే 10 ఏళ్ల జైలు, రూ.50 లక్షల జరిమానా!
- ప్రశ్నా పత్రాల లీక్, పరీక్షల్లో అక్రమ పద్ధతులు, మోసాలకు పాల్పడిన వారికి ఐదేళ్ల నుంచి గరిష్ఠంగా 10 ఏళ్ల జైలుశిక్ష
- సర్వీస్ ప్రొవైడర్లపై జరిమానాను రూ. కోటి నుంచి రూ.5 కోట్లకు పెంపు

# అంబేద్కర్ విగ్రహం పట్ల ఎమ్మెల్యే శంకరయ్య ద్వంద వైఖరి విడాలి

**అక్రమ నిర్మాణాలు తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తుంది అధికార పార్టీ**

**ముఖ్య కూడలిలోనే అంబేద్కర్ విగ్రహం స్థాపించాలని**

**బిఎస్పి డిఎస్పి, సిపిఎం , సిపిఐ ఎమ్మార్పీఎస్, ౦ ఎమ్ఆర్పిఎస్, మాల మహానాడు, వీ౹౼ూ, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ, ఎస్ఎఫ్ఐ ,ఏఐఎస్ఎఫ్ తదితర పార్టీల ఉమ్మడి డిమాండ్**

**షాద్ నగర్ మహాన్ న్యూస్ జులై 25:** భారతదేశంలో సమానత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే డా. బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహాన్ని చౌరస్తాలోనే సర్కిల్ ఏర్పాటు చేసి ప్రతిష్ఠించాలని బిఎస్పి డిఎస్పి, సిపిఎం , వీ౹౼ూ, , ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ , తెలంగాణ ఉద్యమకారుల సంఘం, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ పార్టీలు మరియు ప్రజా సంఘాలు ఉమ్మడిగా డిమాండ్ చేస్తున్నాయి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ అంబేద్కర్ సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రజలందరికీ సమాన అవకాశాలు, సమాన ప్రాతినిధ్యం, ఆత్మగౌరవం , సోదర భావం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని ఆయన్ని కొనియాడారు, అలాంటి మహనీయుని విగ్రహాన్ని భారతదేశంలో కాకుండా ప్రపంచ దేశాలు ప్రతిష్టించుకొని గర్వంగా మాట్లాడుతుంటే షాద్నగర్ నియోజకవర్గం లో ఎందుకు భిన్నంగా అధికార పార్టీ నాయకులు వ్యవహరించడం దురదృష్టకరమని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తెలిపారు. షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ గారు ఎమ్మెల్యేగా ఎన్నిక కాకముందు అఖిలపక్ష సమావేశంలో అంబేద్కర్ గారి విగ్రహాన్ని చౌరస్తల్లో ప్రతిష్టించి, వలయం ఏర్పాటు చేసి దానికి అంబేద్కర్ చౌరస్తా నామకరణం చేయాలని మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు , అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే శంకర్ గారిలో మార్పు వచ్చిందని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకుండా వాళ్ల పార్టీ నాయకుల చేత అధికారులపై ఒత్తిడి తీస్తూ పరోక్షంగా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం చౌరస్తా నుంచి తీసివేయడానికి కారకులవుతున్నాడని దుయ్యబట్టారు, బాబాసాహెబ్ అంబేద్కర్ కు వ్యతిరేకమా అని ప్రశ్నించారు, ఎన్నో పోరాటాలతో ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహం మహనీయుని విగ్రహం ప్రతిష్టించే సమయంలో అప్పుడున్న పోలీసులు నాయకుల తలపై గన్ని పెట్టి ప్రాణం తీస్తామని బెదిరించిన ప్రాణం పోయినా అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టి తీరుస్తామన్న నాయకుల పోరాటాన్ని తక్కువ చేసి చూడడం తగదన్నారు, ప్రస్తుతం షాద్నగర్ చౌరస్తాలో రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ప్రతిష్టిచ్చింది కాంగ్రెస్ నాయకులేనని, అందువల్లనే ఆక్సిడెంట్లు జరిగి చాలామంది మరణాలకు కార్పొరేటర్ అని తెలిపారు, , ట్రాఫిక్, సమస్యలకు కారణం అంబేద్కర్ విగ్రహం కాదని, రహదారులు మరియు ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మించిన అక్రమ నిర్మాణాలేనని తెలిపారు. అందువల్ల ముందుగా అన్ని అక్రమ నిర్మాణాలను చట్టప్రకారం తొలగించి, అనంతరం చౌరస్తాను శాస్త్రీయంగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలను వదిలిపెట్టి, అంబేద్కర్ విగ్రహం జోలికి రావడం సమంజసం కాదు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకుండా అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించడానికి లేదా తరలించడానికి ప్రయత్నిస్తే ప్రజలు సహించరు. అలాంటి ప్రయత్నాలను అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు ఐక్యంగా అడ్డుకుంటాయి. షాద్నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం చుట్టూ అందమైన సర్కిల్, రక్షణ కంచె, లైటింగ్, పచ్చదనం, సీసీ కెమెరాలు, తగిన మౌలిక సదుపాయాలు కల్పించి, ఆ ప్రాంతాన్ని ఆదర్శప్రాయమైన ప్రాంతంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశంపై ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజల అభిప్రాయాలను గౌరవించాలి. లేకపోతే రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, యువజన, కార్మిక సంఘాలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా దశలవారీ ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహాన్ని తొలగించి, ప్రజల మనోభావాలను




గాయపరిచే విధంగా వ్యవహరిస్తే, ప్రజలు సహించరని జరిగే పరిణామాలకు కాంగ్రెస్ పార్టీ మరియు షాద్నగర్ ఎమ్మెల్యే శంకర్ గారు బాధ్యత వహించాలని అల్టిమేట్ మ్ జారీ చేశారు. సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ, ప్రజల ఆత్మగౌరవం కోసం ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్, బిఎస్పి షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తుప్పరి కుమార్ , అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొండేటి మహేందర్ , ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెన్నయ్య, పోమాల జయప్రసద్, సిపిఎం పార్టీ షాద్నగర్ డివిజన్ బాధ్యులు ఈశ్వర్ నాయక్, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహ మాదిగ, టి ఎమ్మార్పీఎస్ నాయకులు సింగపాగ జంగయ్య, మాల మహానాడు రంగారెడ్డి జిల్లా బాధ్యులు మహేష్ మాల, ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు మోహన్ నాయక్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఫరుక్ నగర్ మండల అధ్యక్షులు దొడ్డి రవీందర్, ఎస్సీ ఎస్టీ రైట్ ప్రొటెక్షన్ సొసైటీ జిల్లా నాయకులు జనార్ధన్, టెలిఫోన్ వెంకటయ్య గారు, ఎమ్మార్పీఎస్ ఫరూక్ నగర్ మండల నాయకులు బొబ్బిలి పాండు , ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆకాశ నాయక్, తదితర రాజకీయ ప్రజాసంఘాల విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ స్థాయి జనసేన పార్టీ కార్యకర్తల మీటింగ్.

**జనసేన జాయినింగ్ కమిటీ సభ్యులు చిరాజ్ ప్రజిత్ గౌడ్, తనూజారెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలో జనసేన ఆత్మీయ సమావేశం**


**చేవెళ్ల జూలై 25 మహాన్ న్యూస్** ముఖ్య అతిథిగా రామ్ తాళ్లూరి, =ఖ సాగర్, తనీష్ తదితరులు పాల్గొన్నారు చేవెళ్ల మండల పరిధిలోని ఎవిుఆర్ గార్డెన్ చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల మీటింగ్ జరిగింది. తెలంగాణలో రాబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో జనసేనా పార్టీ పోటీ చేస్తుంది సభావేదికగా వక్తలు కార్యకర్తలను ఉద్దేశించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జెంట్రాల్ సెక్రటరీ రామ్ తాళ్లూరి మాట్లాడుతూ.... గ్రామస్థాయి నుంచి జనసేన పార్టీని బలోపేతం చేస్తామని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అన్నారు. తెలంగాణ ప్రజలు ఆకాంక్షమేరకు నవ తెలంగాణ సాధించే వరకు తమ పోరాటం ఆగదన్నారు. తెలంగాణ ఉద్యమ స్పూర్తితో జనసేన ఏర్పాటైందని, పార్టీ సిద్ధాంతాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి తీసుకెళ్లి ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో 6 వేల వరకు పార్టీ సభ్యత్వాల నమోదైందని, పార్టీ భావజాలం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ ప్రధాన అజెండా అని వెల్లడించారు.తెలంగాణ యువత పెద్ద ఎత్తున రాజకీయాల్లోకి రావాలని, యువతే రాజకీయ వ్యవస్థలో మార్పుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. ఎన్నో




సంవత్సరాలుగా కుటుంబ వారసత్వ రాజకీయాల వల్ల ప్రజలకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ప్రజలకు సేవ చేయాలనే తపన ఉన్నవారే రాజకీయాల్లోకి రావాలని, ప్రజలు కోరుకున్న మార్పు వచ్చేవరకు తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని అన్నారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలంగాణపై ప్రత్యేక ప్రేమ, అభిమానం ఉందని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఆయన గతంలోనే ప్రశ్నించారని, ప్రజల తరపున నిరంతరం గొంతెత్తుతున్న నాయకుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపడతామని, ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకుంటామని తెలిపారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యతతో పాటు గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలు, పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని సంపాదించేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ తెలంగాణ అభివృద్ధి కోసం జనసేన పార్టీ తన ఉద్యమాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తుందన్నారు. అనంతరం యువకులు జనసేన పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రచార కార్యదర్శి ఆర్. కే సాగర్, స్టార్ క్యాంపెయినర్ తనీష్ అల్లాడి, రాష్ట్ర నాయకులు మచ్చా సుధాకర్, ముమ్మారెడ్డి, ప్రేమ్ కుమార్, మేకల సతీష్ రెడ్డి, మీసాల శ్రీనివాసరావు, గడల శ్రీనివాసరావు, రామకృష్ణ మిరియాల, శిరీష పొన్నూరు, దామోదర్ రెడ్డి, సురేష్ రెడ్డి, గుడిబండ రవి, జాగీర్దర్ (కర్ణాటక), ప్రేమ్ గాంధీ, చేవెళ్ల నాయకులు తదితరులు.

# గడియారం రామకృష్ణ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

స్వర్గస్తులు గడియారం రామకృష్ణ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం గడియారం రామకృష్ణ జననము 6 మార్చ్ 1919 మరియు మరణము 25 జూలై 2006 ఒక తెలుగు రచయిత సంస్కృతిక పండితుడు పరిశోధకుడు సంస్కర్త మరియు చిత్రకారుడు శర్మ తన ఆత్మకథ శతపత్రం 100 రేకులు కు గాను 2007 సంవత్సరానికి గాను తెలుగులో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును గెలుచుకున్నారు తన వందరేకులు పుస్తకంలో శర్మ తన గురించి రాయడానికి చాలా తక్కువ స్థలాన్ని కేటాయించారు కానీ తన తొమ్మిది దశాబ్దాల సుదీర్ఘ జీవితంలో తాను చూసిన వాటిని రాశారు ఆయన ఆత్మకథ సమకాలిక సామాజిక రాజకీయ మరియు సాంస్కృతిక పరిస్థితులపై ఒక ప్రామాణిక రచనగా అనిల్చింది శర్మ తన వందరేకులు పుస్తకాన్ని తన భార్య కమలమ్మకు ఆమె సహనాన్ని ప్రశంసిస్తూ సమర్పించాడు బాల్యం శర్మ 1919 మార్చ్ 6న అనంతపురం జిల్లాలోని ఒక సాంప్రదాయ తెలుగు బ్రాహ్మణ కుటుంబంలో జన్మించినాడు మరియు తరువాత తన బాల్యంలో తన కుటుంబంతో కలిసి మహబూబ్నగర్ జిల్లాలోని ఆలంపూర్ వలస వెళ్లి ఆ చారిత్రాత్మక పట్టణాన్ని తన నివాసంగా చేసుకున్నాడు ఆయన తన జీవితంలో సగభాగాన్ని ఆలంపూర్ లోని శిథిలావస్థలో ఉన్న జోగులాంబ ఆలయం పునరుద్ధరణకు అంకితం చేశారు మరియు చారిత్రాత్మక ఆలయ సముదాయాన్ని కాపాడడానికి వరద రక్షణ కూడా నిర్మాణం కోసం పోరాడాడు శర్మ 25 జూలై 2006 రోజున మరణించాడు తన ఆత్మకథ సతపత్రములు 100 రేకులకు గాను 2007లో తెలుగు సంవత్సరానికి గాను




మరణ అనంతరం తెలుగులో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు ఈరోజు గడియారం రామకృష్ణ గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్ణాటక మీ అందరివాడు కర్నాటి

## నిర్మలానంద గారి వర్ధంతి సందర్భంగా నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




స్వర్గస్తులు నిర్మలానంద గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ఈరోజు స్వర్గీయ నిర్మలానంద గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు నిర్మలానంద అనే పేరుతో సాహితీవేత్తగా చిరపరిచితుడైన ఇతని అసలు పేరు ఆయన ప్రజాసాహితి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అనువాదికుడిగా ప్రసిద్ధుడు జననము ముప్పన మల్లేశ్వరరావు 20 తారీకు అక్టోబర్ 1935 రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో జన్మించినాడు మరణం 24 జూలై 2018 వయస్సు 82 సంవత్సరములు మరణ స్థలం హైదరాబాద్ జాతీయత భారతీయుడు ఇతర పేర్లు తెలుగు దాసు విపుల్ చక్రవర్తి విపుల్ రాజ్ వాత్సాయనుడు వృత్తి గౌరవ సంప్రదాయకుడు ప్రజాసాహితి జీవిత భాగస్వామి రుక్మిణి సంతానం శివ జయ సూర్య శైలజ అచలజ జీవిత విశేషాలు ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో 1935 అక్టోబర్ 20 తారీకున జన్మించినాడు జాతీయోద్యమ సుప్రభాతం ఉన్న తండ్రి మల్లికార్జునరావు సలహాతో జాతీయ హైస్కూల్ చదువు పూర్తయ్యే నాటికి హిందీలో పరీక్షలు పాస్ అయ్యాడు అనకాపల్లిలోని ప్రసిద్ధ శారద గ్రంధాలయానికి పెద్దది ఎక్కువగా ఉన్న ఎర్రయ్య పంతులు ఆయనని ఎంతో ప్రోత్సహించారు స్వతహాగా రంగంలోకి అడుగుపెట్టేలా చేసింది హిందీ ఒరియా బెంగాలీ ఇంగ్లీష్ భాషలో ప్రావీణ్యం సంపాదించాడు నిర్మలానంద వృత్తిరీత్యా రైల్వే శాఖలో పనిచేసి పదవీ విరమణ చేశారు ప్రకృతి అయిన సాహిత్య రంగంలో తన ఆఖరి ఘడియలు వరకు కొనసాగాయి దాదాపు 67 ఏళ్ల పాటు సాహిత్య రంగాన్ని వీడని వ్యక్తిత్వం ఆయనది మరణం ఇతడు 24 జులై 2018 తేదీన హైదరాబాద్లోనే తన 84 వేట మరణించినాడు ఈరోజు మీరు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్రమంత్రి డాక్టర్ తండా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి

## చేకూరి రామారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ కర్నాటి మనోహర్





చేకూరి రామారావు

చేకూరి రామారావు గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం చేకూరి రామారావు తెలుగు సాహిత్య ప్రపంచానికి విమర్శకుడు భాషా శాస్త్రవేత్త గా పిలువబడేవారు డాక్టర్ చేకూరి రామారావు జననము , 1 అక్టోబర్ 1934 మరణం 24 జూలై 2014 చీరాగా అందరికీ సుపరిచితులు ఆధునిక భాషా శాస్త్ర రంగంలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చిన నోమ్ని పరివర్తన సిద్ధాంతాన్ని ఉపయోగించి తెలుగు వాక్యాన్ని విశ్లేషించి కొత్త ఉరవడికి ఆధ్వర్యంలో జననం చేకూరి రామారావు, 1 అక్టోబర్ 1934 జనన స్థలం ఖమ్మం జిల్లా మధిర తాలూకాలో ఇల్లెందు పాడు గ్రామంలో జన్మించినాడు మరణం 24 జూలై 2014 అప్పటికి వయస్సు 79 సంవత్సరాలు మరణస్థలం హైదరాబాద్లోని హబ్సిగూడ మరణ కారణం గుండెపోటు నివాస ప్రాంతం హైదరాబాద్ ఇతర పేర్లు చే రా వృత్తి సాహిత్య విమర్శకుడు భాష పరిశోధకులు వ్యక్తిగత జీవితం, 1 అక్టోబర్ 1934 రోజున ఖమ్మంలోని మధుర తాలూకా ఇల్లందులపాడులో జన్మించినాడు హెచ్ ఎస్ సి వరకు మచిలీపట్నంలో చదువుకున్నాడు ఆంధ్ర విశ్వవిద్యాలయం నుండి ఎంఏ తెలుగు చదివి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తోమాటి దూనప్ప ప్రోత్సాహంతో భాషా శాస్త్రంలో ఎంఏ పట్టబద్రుడు అయ్యాడు భాషావేత్త బద్రిరాజు కృష్ణమూర్తి ప్రోత్సాహంతో అమెరికాలోని కూర్నల్ యూనివర్సిటీ నుంచి తెలుగు భాష పరివర్తన సిద్ధాంతం ట్రాన్స్ఫర్మేషన్ థియరీ ఇన్ తెలుగు అనే అంశంపై పిహెచ్డి పొందాడు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాష శాస్త్రాధిపతిగా పనిచేస్తున్న కాలంలో చేరా దగ్గర డాక్టర్ ద్వారా శాస్త్రి శిక్షణ పొందాడు తన నివాసంలో ధ్యానం చేస్తుండగా 24 జులై 2014 రాత్రి గుండె పోటు వచ్చి మృతి చెందాడు ఆధునిక భాషా శాస్త్ర రంగంలో కొత్త విప్లవాన్ని తీసుకువచ్చిన నామ్ చాన్స్ కి పరివర్తన సిద్ధాంతాన్ని ఉపయోగించి తెలుగు వ్యాఖ్యాన్ని విశ్లేషించి కొత్త వరవడికి ఆధ్యులయ్యాడు ఆంధ్రజ్యోతి ఆదివారం లో చేరాతలు అన్న శీర్షిక నిర్వహించడం ద్వారా తెలుగు సాహిత్య విమర్శ రంగంలోకి సుడిగాలిలా దూసుకు వచ్చి సంచరం సృష్టించాడు ఒక కొత్త విమర్శ ధోరణిని ప్రవేశపెట్టాడు ఈయన రాసిన స్మృతి కిరణాంకాలు అనే వ్యాస సంపుటికి 22 లో భారత ప్రభుత్వం కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు బహుకరించింది ఈరోజు చేకూరి రామారావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మీ అందరివాడు కర్నాటి

మహాన్ న్యూస్

# హరే కృష్ణ కోణార్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు స్వర్గస్తులు హరే కృష్ణ కోణార్గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము హరికృష్ణ కోణార్, 5 ఆగస్టు 1915 హెచ్ కే కోణార్ అని కూడా పిలువబడే ఈయన ఒక భారతీయ మార్క్సిస్ట్ విప్లవకారుడు వ్యవసాయ సిద్ధాంతకర్త రైతు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా మార్క్సిస్ట్ వ్యవస్థాపక సభ్యులలో ఒకరు మరియు పశ్చిమబెంగాల్లో భారతదేశపు మొట్టమొదటి మరి అతి పెద్ద వ్యవసాయ సంస్కరణకు 1960 లు మరియు 1970 ల మధ్య ఈయన భారత దేశంలోని కమ్యూనిస్టు ఉద్యమాలలో జుగాంతర్ పార్టీకి చెందిన బేగడ్ దోపిడీ కేసులో ప్రమేయం ఉన్నందుకు 18 ఏళ్ల వయసులో కోనార్ను అండమాన్ లోని సెల్యులర్ జైలుకు ఆరు సంవత్సరాల పాటు బహిష్కరించారు అక్కడ ఆయన మొదటి నిరాహార దీక్షలో పాల్గొన్నారు మరియు 1935లో ఆయన కమ్యూనిస్టు కంసాలిడేషన్ను స్థాపించి చారిత్రాత్మక రెండవ నిరాహార దీక్షకు నాయకత్వం వహించారు అఖిలభారత కిసాన్ సభ ప్రధాన కార్యదర్శి పదవీకాలం 28 జనవరి 1968 నుండి 23 జూలై 1974 వరకు పశ్చిమబెంగాల్ ప్రభుత్వపు మొదటి భూమి మరియు భూమి శత్రు శాఖ మంత్రి పదవీకాలం 25 ఫిబ్రవరి 1969 నుండి 16 మార్చ్ 1970 వరకు పశ్చిమ బెంగాల్ శాసనసభ సభ్యులు 1957 నుండి 1972 వరకు పరిపాలనా కమిటీ డిప్యూటీ సభ్యులు పదవీకాలం 1970 నుండి 1974 వరకు వ్యక్తిగత వివరాలు, 5 ఆగస్టు 1915 కమ్మర్ గోరియా భరత మాన్ జిల్లా బెంగాల్ ప్రేసి డటటన్సీ బ్రిటిష్ ఇండియా మరణం 23 జూలై 1974 వయస్సు 58 సంవత్సరములు మరణ స్థలము కలకత్తా పశ్చిమబెంగాల్ భారతదేశం మరణానికి కారణం మెడ క్యాన్సర్ విశ్రాంతి స్థలం స్మశాన వాటిక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ 1964 నుండి 1974 వరకు భారత కమ్యూనిస్టు పార్టీ 1938 నుండి 1946 వరకు జీవిత భాగస్వామి బీవా కోణార్ వివాహము 1941 బంధువులు కృష్ణ కోణార్ సోదరుడు మహారాణి కోణార్క్ కోడలు విద్య బంగబాసి కళాశాల భూ సంస్కరణ విధానాలు భూ గరిష్ట పరిమితి చట్టాలకు మించి పెద్ద భూస్వాములు వద్ద ఉన్న అదనపు భూమిని స్వాధీనం చేసుకోవడంలో మరియు బినామీ అసత్య నామాలు భూములను ప్రభుత్వానికి అప్పగించడంలో హరికృష్ణ కోణార్ కీలక పాత్ర పోషించాడు ఈ విధంగా అప్పగించబడిన భూమి పరిణామం సుమారు పది లక్షల ఎకరాలు 4 వేల కిలోమీటర్లు సారవంతమైన వ్యవసాయ భూమి తదనంతరం హరే కృష్ణ కోణార్ మరియు వినోద్ చౌదరి నాయకత్వంలో 24 లక్షల మంది భూమిలేని మరియు పేద రైతులకు భూమి పంపిణీ చేయబడింది ఈ భూ సంస్కరణ 1978 నాటి ఆపరేషన్ బర్గాతో పాటు తదుపరి ఎన్నికలలో లెఫ్ట్ ఫ్రంట్ విజయానికి పునాది వేసిందని వాదించబడింది పశ్చిమ బెంగాల్ యొక్క రెండు దశల భూ సంస్కరణల ప్రతి దశలోనూ ఆ కార్యక్రమానికి మార్గ నిర్దేశం చేసి నాయకత్వం వహించడానికి ఒక దిగ్గజం ఉండడం చరిత్రలోనే ఒక విచిత్రమైన మలుపు వారిలో ఒకరు హరే కృష్ణ కోణార్ మరొకరు బినోయి చౌదరి వీరిద్దరూ ఆ ఆశయానికి పూర్తిగా అంకితమైన వారు శాస్త్రీయ సోషలిజం సూత్రాలను ఘడంగా విశ్వసించేవారు దశాబ్దం చివర్లో పరిపాలనలోని స్తప్తదను తొలగించడానికి సమాజం మరియు రాజకీయ వ్యవస్థ పై పశ్చిమబెంగాల్ భూస్వాముల పట్టును విచ్ఛిన్నం చేయడానికి కోణార్ యొక్క భయంకరమైన అస్థిరత అవసరమైంది మరో సామాజిక రాజకీయ నేపథ్యంలో భారీ ఆపరేషన్ బర్గా విజయం కోసం అధిక సంఖ్యాక ప్రజలను తనతో పాటు తీసుకువెళ్లడానికి బినోయి చౌదరి యొక్క స్నేహపూర్వక గాంధీ ధోరణి కూడా అంతే అవసరమైంది రెండు విభిన్న చారిత్రక పరిస్థితులలో భూ సంస్కరణను అమలు చేయడానికి ప్రతి ఒక్కరూ తమదైన ప్రత్యేక పాత్రను పోషించారు 1967లో మొదటి యునైటెడ్ ఫ్రంట్ యు ఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇప్పుడు ప్రసిద్ధి చెందిన నక్సల్ బరి ఉద్యమం యొక్క మొదటి బోనం సంబంధించిన బడింది ఆ దాడిలో పశ్చిమ బెంగాల్ పోలీస్ ఇన్స్పెక్టర్ వంగేలి మరణించారు గ్రామీణ ప్రాంతాలు అశాంతితో రగిలిపోతున్నాయి హరే కృష్ణ కోణార్ భూమి భూమి శిస్తు శాఖ మంత్రి అయినప్పటికీ అది ఒక సంక్షోభ సమయం సుక్కున ఫారెస్ట్ బంగ్లాకు సుమారు 6 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఒక అడవిలో తన పాత సహచరుడైన కాను సన్యాల్తో అర్ధరాత్రి నుండి తెల్ల జామ్ తెల్లవారుజాము వరకు ఆయన జరిపిన చర్చలు విఫలమయ్యాయి కొత్త ప్రభుత్వం ఒక తీవ్రవాద రైతాంగ ఉద్యమాన్ని ఎదుర్కొంది ప్రభుత్వం అని చేత యంత్రాంగం యొక్క క్రూరమైన ఆ ఉద్యమం రహస్య మార్గాల ద్వారా వ్యాప్తి చెందడానికి సహాయపడుతుందని కోణార్ధంగా నమ్మారు స్వయంగా తీవ్రవాద రైతాంగ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి కావడంతో సాయుధ గేరిల్లా చర్యలలోని నీటిలో చేప వంటి ఎత్తుగడలు ఆయనకు తెలుసు




భూములేని భూమి కొరత ఉన్న రైతుల భూమి ఆకలిని గణనీయంగా తీర్చడం ద్వారా వారిని వ్యవసాయం నుండి విడదీసి ఆ నీటిని ఆవిరి చేయాలని ఆయన నిశ్చయించుకున్నాడు రాష్ట్రంలోని భూస్వాముల రహస్యంగా కలిగి ఉన్న గరిష్ట పరిమితం మిగులు భూమిని రైతులకు అప్పగించడం ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుందని ఆయన భావించాడు అధికారం చేపట్టిన కొద్ది కాలానికి హరే కృష్ణ కోణార్ పరిమల్ ఉపాధ్యాయులు భూ రికార్డుల మరియు సర్వేల డైరెక్టర్గా నియమించండి గరిష్ట పరిమితికి మించి వీణామేగా ఉన్న భూమిని వెలికి తీసి చట్టబద్ధమైన ప్రక్రియ ద్వారా దానిని రాష్ట్రానికి అప్పగించే బాధ్యతను ఆయనకు అప్పగించారు వ్యక్తిగత జీవితం వివాహం 1938లో జైలు నుండి విడుదలైన తర్వాత కోణార్ తండ్రి తన కొడుకును వ్యాపారం లోకి దించి అతని ఆస్తుల విలువను పెంచాలని సంకల్పించాడు నిరాశ ఎదురైనప్పటికీ అతను వదులుకోవడానికి నిరాకరించాడు తన కొడుకుకు పెళ్లి చేసి పిల్లలను కలిగినచో కోణార్ తప్పకుండా ఇంటికి తిరిగి వస్తాడని అతను నమ్మరు చివరకు మూడేళ్ల ప్రయత్నం తర్వాత కోణార్క్ పెళ్లికి అంగీకరించాడు కానీ కేవలం మూడు షరతులు మీద మాత్రమే, 1 కట్నం తీసుకోకూడదు, 2 కమ్యూనిస్టు పార్టీ నిధులకు 1500 రూపాయలు చెల్లించండి, 2 పెళ్లికి ముందు వధువుతో విడిగా మాట్లాడడానికి అనుమతించడం వివాహ షరతులకు అంగీకరించాడు మరి వివాహానికి ముందు కోణార్క్ ప్రమీల దాంతో మాట్లాడి ఆమెకు ఇలా చెప్పాడు నేను జైలులో ఉన్నప్పుడు ఒక కమ్యూనిస్టును భవిష్యత్తులో నేను జైలులోనే ఆజ్ఞాతంలోనూ ఉండాలి నన్ను చంపేవచ్చు కూడా నాయి అనిచిత జీవితంలో మీరు కొనసాగగలరా ప్రమీల దాస్ ఇలా బదులిచ్చారు మీ అనిషిత జీవితంలో నేను మీతో కొనసాగలను 1974లో కోణార్ అధికంగా సిగరెట్లు తాగడం వలన మెడ క్యాన్సర్ తో బాధపడుతున్నట్లు నిర్ధారణ అయింది అతని పరిస్థితి విషమంగా ఉండడంతో అతను చికిత్స కోసం వెంటనే యునైటెడ్ స్టేట్ కు వెళ్లాడు స్టేట్స్లో వైద్యులు అతనికి ధూమపానం చేయవద్దని లేదా బిగ్గర్ గా మాట్లాడవద్దని కచ్చితంగా చెప్పారు అతను భారతదేశానికి తిరిగి వచ్చి కొన్ని నెలల పాటు సాధారణ దినచర్యలో ఉన్నాడు అయితే 1970 దశకం అంతట భారత మరియు పశ్చిమ బెంగాల్ రాజకీయాలు ఉచ్ఛ స్థితిలో ఉన్నాయి కాబట్టి అతను మొదట్లో వైద్యుల సలహాను విస్మరించి సమావేశాలకు హాజరు కావడం మరియు ప్రసంగాలు చేయడం ప్రారంభించాడు అతని పరిస్థితి రోజురోజుకు క్రమంగా క్షీణించింది మరియు జూన్ 1974లో అతనికి తీవ్రమైన పరిస్థితి కారణంగా కోణార్ను కలకత్తాలోని పార్క్ సర్కస్ లో ఉన్న టింబర్ నర్సింగ్ హోమ్ లో చేర్చారు మరియు ఆసుపత్రిలో ఉన్న ఒక నెల కాలంలో కోణార్ పలువురు నాయకులు పాత్రికేయులు మరియు పరిశోధకులను తీసుకొని వారితో వివిధ జాతీయం మరియు అంతర్జాతీయ సమస్యల గురించి మాట్లాడు నెలలో మొదటి ఆపరేషన్ విజయవంతం జరిగింది మరొక ఆపరేషన్ జరుగుతుంది కానీ దురదృష్టవశాత్తు రెండవ ఆపరేషన్ తర్వాత అతను నెమ్మదిగా మృత్యువు వైపు పయనించాడు మరియు 23 జూలై 1974 న 1830 గంటలకు కోల్కతాలో కేవలం 58 సంవత్సరాల వయసులో మెడ క్యాన్సర్ తో మరణించారు ఆయన మరణం తరువాత అపూర్వమైన స్థాయిలో ప్రజలు సంతాపం తెలిపారు మరుసటి రోజు జూలై 24 ఉదయం 10 గంటలకు ఆయనను 33 హాలీముద్దీన్ వీధిలోని ముజఫర్ అహ్మద్భవన్ కు తీసుకువచ్చారు ఆయన భౌతికకాయాన్ని పిసి కార్యాలయ హాలులో ఉంచారు ఇందిరాగాంధీ అనేక ఇతర క్యాబినెట్ మంత్రులు ఉత్తరకొరియా వియత్నాం చైనా మరియు సోవియ యూనియన్ నుండి వచ్చిన అంతర్జాతీయ ప్రతినిధి బృందాలతో సహా లెక్కలేనంత మంది ప్రజలు తమ చివరి నివాళులు అర్పించడానికి ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు వరుసలు నిలబడ్డారు పూల మాలలు వేసే క్రమంలో మధ్యాహ్నం మూడు గంటల వరకు సాగింది ధర్మస్థల మీదుగా ఏజేసీ బోస్ రోడ్ నుండి స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో ఆయన భౌతికకాయాన్ని వీధిలోకి తీసుకువచ్చినప్పుడు నగరం నలుమూలల నుండి ప్రజలు వెల్లువెత్తడంతో పోలీసులు మరియు వాలంటీర్లు నిత్యాయంగా చూస్తూ ఉండిపోయారు ధర్మతాల నుండి కియోరట లకు రహదారి దాటనికే దాదాపు రెండు గంటల సమయం పట్టింది చివరకు 1800 గంటలకు గంగా నది ఒడ్డున ఉన్న స్మశాన వాటికలో కోణార్క్ హిందూ సాంప్రదాయాల ప్రకారం అంతక్రియలు జరిపారు అక్కడ అతని విద్యుత్ కొలిమిలో దహనం చేశారు పచ్చావ్యంగా ప్రభుత్వం అతనికి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది జూలై 25న అన్ని జాతీయ మరియు రాష్ట్ర పత్రికలలో ఒక ప్రకటన ప్రచురించారు ఒక అంత్యక్రియల ఊరేగింపులో ఇంతటి జన సమూహాన్ని కలకత్తా వీధులు చూడలేదు అని ఆ యొక్క వార్త ఈరోజు కోణార్గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం మీ అందరివాడు కర్నాటి

# అజీమ్ ప్రేమ్ జీ గారి జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం



2013లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదికలో ప్రేమ్‌జీ

ఈరోజు ప్రముఖ వ్యాపారవేత్త అజీమ్ ప్రేమ్ జి గారి జన్మదిన సందర్భంగా వారికి అభినందనలు శుభాకాంక్షలు శు భాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం అజీమ్ ఆసిన్ ప్రేమ్ జీ వీరి జననము 24 జులై 1955 రోజున ఒక భారతీయ మిలినియర్ వ్యాపారవేత్త మరియు పరోపకారి ఈయన విప్రోపు చైర్మన్ గా పనిచేశారు ప్రేమ్ జీ బోర్డులో నాన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడుగా మరియు వ్యవస్థాపక చైర్మన్గా కొనసాగుతున్నాడు 2010లో ఆసియా వీక్ పత్రిక ప్రపంచంలోనే 20 మంది అత్యంత శక్తివంతమైన వ్యక్తులలో ఈయనను ఎంపిక చేసింది 2004 నుండి 2011 వరకు టైం మ్యాగజైన్ ఈయనను వందమంది అత్యంత అత్యంత ప్రభావంతమైన వ్యక్తుల జాబితాలో చేర్పింది చాలా సంవత్సరాలుగా ఈయన 500 మంది అత్యంత ప్రభావంతమైన ముస్లింల జాబితాలో క్రమం తప్పకుండా చోటు సంపాదించాడు ఈయన బెంగళూరులోని అజీమ్ ప్రేమ్జీ విశ్వవిద్యాలయానికి చాన్సిలర్ గా కూడా పనిచేస్తున్నాడు భారత ప్రభుత్వం భారతదేశపు రెండవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మ విభుషను ప్రేమ్జీకి ప్రధానం చేసింది పుట్టింది అజీమ్ హాసిం ప్రేమ్ జి 24 జులై 1945 ప్రస్తుత వయస్సు 81 సంవత్సరంలో నివాసము బాంబే రెసిడెన్సి బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం ముంబై మహారాష్ట్ర భారతదేశం ఆల్మామీటర్ స్టోన్ ఫర్డ్ విశ్వవిద్యాలయం బిఎస్సి వృత్తి విప్రో వ్యవస్థాపక చైర్మన్ పిల్లలు గౌరవాలు పద్మవిభూషణ్ 2011 అక్టోబర్ 2023 ఫోర్బ్ ప్రేమ్ జీ నికర విలువను, 11,6 బిలియన్లుగా అంచనా వేసింది 2013లో అతను గివింగ్ బ్లడ్ సి పై సంతకం చేశారు భారతదేశంలో విద్యపై దృష్టి సారించిన అజీమ్ ప్రేమ్ జి ఫౌండేషన్కు 2.2 బిలియన్ల విరాళంతో ప్రారంభించి తన సంపదలో కనీసం సగం దానం చేయడానికి కట్టుబడి ఉన్నారు అతను ఎడిల్ గివ్ హూరన్ ఇండియా ఫిలాంత్రోపి జాబితాలో పలుమార్లు అగ్రస్థానంలో నిలిచాడు ప్రారంభ జీవితం కుటుంబంలో జన్మించాడు అతని తండ్రి ఒక ప్రముఖ వ్యాపారవేత్త మరియు బర్మా రైస్ కింగ్ అని పిలువబడ్డాడు పాకిస్తాన్ వ్యవస్థాపకుడైన మహమ్మద్ అలీ ఇచ్చిన అతని తండ్రి మహమ్మద్ షమీం ప్రేమలేని పాకిస్తాన్ కు రావాలని ఆహ్వానించారు అతను తిరస్కరించి భారతదేశంలోనే ఉండడానికి ఇష్టపడ్డాడు ప్రేమ్ జీ స్టోన్ ఫోర్డ్ విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్లు బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందాడు ఆయన యాస్మిన్ ప్రేమ్జీని వివాహం చేసుకున్నాడు ఈ దంపతులకు రిశాజ్ మరియు తారీకు అనే ఇద్దరు పిల్లలు ఉన్నారు త్రిష ప్రేమ్ జీ ప్రస్తుతం విప్రో చైర్మన్గా ఉన్నారు 1945లో మహమ్మద్ షమీం ప్రేమ్ జీ మహారాష్ట్రలోని జలగం జిల్లాలో ఉన్న అమల్మీర్ అనే చిన్న పట్టణంలో ఇండియన్ వెజిటేబుల్ ప్రోడక్ట్ లిమిటెడ్ను స్థాపించారు ఇది సన్ఫ్లవర్ వనస్పతి బ్రాండ్ పేరుతో వంటనూనెను మరియు నూనె తయారీలో ఉత్పత్తి అయిన 787 అనే బట్టల సబ్బును తయారు చేసేది 1966 లో తన తండ్రి మరణ వార్త తెలియగానే అప్పటి ఇరవై ఒక్క ఏళ్ల అజీమ్ ప్రేమ్ జీ తాను ఇంజనీరింగ్ చదువుతున్న స్టోన్ ఫోర్ విశ్వవిద్యాలయం నుంచి విప్రో బాధ్యతలు స్వీకరించడానికి ఇంటికి తిరిగి వచ్చాడు ఆ సమయంలో వెస్టన్ ఇండియన్ వెజిటేబుల్ ప్రొడక్ట్స్ అని పిలువబడిన ఈ సమస్త హైడ్రో జనతేడ్ ఆయిల్ తయారీలో నిమగ్నమై ఉండేది కానీ అజీమ్ ప్రేమ్ జీ తరువాత ఈ సంస్థను బేకరీ ఫ్యాట్స్ జాతిపరమైన పదార్థాలతో తయారుచేసిన టాయిలెట్రీలు జుట్టు సంరక్షణ సభ్యులు పిల్లల టాయిలెట్రీలు లైటింగ్ ఉత్పత్తులు మరియు హైడ్రాలిక్ సిలిండర్ వరకు విస్తరించారు భారతదేశంలోని ఐబీఎం బహిష్కరణ తర్వాత ప్రేమ్జీ కంపెనీ పేరును విప్రో గా మార్చి అమెరికన్ కంపెనీ సెంటినల్ కంప్యూటర్ కార్పొరేషన్ తో సాంకేతిక సహకారంతో మినీ కంప్యూటర్స్ లను తయారు చేయడం ద్వారా హైటెక్నాలజీ రంగంలోకి ప్రవేశించాడు తర్వాత ప్రేమ్జీ సభ్యుల నుండి సాఫ్ట్వేర్ కు దృష్టి సారించాడు 2006లో ప్రేమ్ జీ తన ఫ్యామిలీ ఆఫీసును పింజి ఇన్వెస్ట్ పేరుతో స్థాపించారు ఈరోజు ప్రేమ్ జీ గారి జన్మదిన సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్యన్న గారి జేఏసీ గౌరవ అధ్యక్షుడు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగబాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మన మహేశ్వరం అందరివాడు మీ కర్నాటి

# ఆలయ ఆవరణములో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు మరియు శ్రీనివాస్ నగర్ కాలనీలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ముఖ్య గౌరవ అతిథి శ్రీ కొలను హనుమంత రెడ్డి.

**మహాన్ న్యూస్ జూలై 25 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని శ్రీనివాస్ నగర్ లో గల శ్రీ శ్రీనివాస అభయ ఆంజనేయ స్వామి, వెంకటేశ్వర స్వామి ఆలయాల తొలి ఏకాదశి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి శ్రీ కొలను హనుమంత రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని



స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు. తధానంతరము కొలను హనుమంత రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అందరూ సుఖశాంతులతో ఉండాలని ఆయుష్ ఆరోగ్యాలతో సిరి సంపదలతో ఆనందంగా జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. అదేవిధంగా నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ డివిజన్ 276 పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీలో ప్రజా ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను కుత్బుల్లాపూర్ ఇన్చార్జి శ్రీ కొలం హనుమంత రెడ్డి మరియు నాయకులు కార్యకర్తలు కాలనీవాసులు కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి డివిజన్ అధ్యక్షులు బొమ్మ వెంకటరెడ్డి తాతారావు, వరగాని, వాసుల, కొలను జీవన్ రెడ్డి, మురళి తదితరులు పాల్గొన్నారు.

# జగదీర్ గుట్ట నూతన ఇన్స్పెక్టర్ సురేష్ గారికి సన్మానం.

**మహాన్ న్యూస్ జులై 25 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** జగదీర్ గుట్ట పోలీస్ స్టేషన్కు నూతనముగా నియమించబడిన ఇన్స్పెక్టర్ సురేష్ గారిని నేడు సిపిఐ స్థానిక నాయకత్వం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ జగదీరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు శాంతియుతంగా జీవించడానికి, పోలీస్ స్టేషన్కు మరియు రక్షకబట్టులకు మంచి పేరు రావడానికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ అనుభవాలతో ఉన్న ఓటర్స్ అందరము కలిసి స్నేహపూర్వకంగా పోలీస్ ఫ్రెండ్లీగా కలిసి కలిసే ఉందామని, పనిచేస్తామని కొనియాడారు పోలీస్ స్టేషన్



అనేది అన్ని దేవాలయంలోతో సమానం అందులో ఉండేది అన్ని రకాల జనతా ప్రజలే.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551